ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 42 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 25 మే 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## వికసిత భారత్ లక్ష్య సాధనలో
# తెలంగాణది కీలక భూమిక



**అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక**
**ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలు**
**అందుకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్**
**నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం**

**న్యూఢిల్లీ మే 24 (ప్రభాత ఉదయం):** వికసిత భారత్ లక్ష్య సాధన మనందరి ఆశయం. అందులో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని మా ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైందని, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని సీఎం ప్రకటించారు. తెలంగాణ రైజింగ్ విజన్ లోని నాలుగు కీలక అంశాలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, వరల్డ్ క్లాస్ ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తామన్నారు. 2047 నాటికి మన భారత దేశాన్ని సూపర్ పవర్ గా, నెంబర్ వన్ గా నిలబెట్టాలన్న మోదీ సంకల్పాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు.'వికసిత భారత్' ప్రణాళికను రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రధాని మోడీ అధ్యక్షతన 11వ నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పహల్గాంలో మారణకాండ సృష్టించిన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి ..మిగతా 2లో




## టీమిండియాలా
# పనిచేద్దాం

**మన అభివృద్ధి వేగాన్ని మరింత పెంచాలి**
**నీతి ఆయోగ్ భేటీలో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ మే 24 (ప్రభాత ఉదయం):** కేంద్రం, రాష్ట్రాలు టీమ్ ఇండియాలాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని ప్రధాని మోడీ అన్నారు. ఢిల్లీలో మోడీ అధ్యక్షతన శనివారం నీతి అయోగ్ 10వ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 'మనం అభివృద్ధి వేగాన్ని పెంచాలి. కేంద్రం, అన్ని రాష్ట్రాలు కలిసి వచ్చి టీం ఇండియాలాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యం అసాధ్యం కాదు అని చెప్పినట్లు- నీతి అయోగ్ ఎక్స్ పోస్టు ద్వారా వెల్లడిరచింది. వికసిత్ భారత్ 2047 థీమ్‌తో ఈ కౌన్సిల్ సమావేశం జరిగినట్లు మోడీ వెల్లడిరచారు. ప్రతి భారతీయుడి లక్ష్యం వికసిత్ భారత్, ప్రతి రాష్ట్రం వికసిత్ అయినప్పుడు, భారత్ కూడా వికసిత్ అవుతుంది. ఇది 140 కోట్ల మంది పౌరుల ఆకాంక్ష అని మోడీ అన్నారు. కాగా, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఈ నితిఅయోగ్ సమావేశానికి ..మిగతా 2లో

# మా పార్టీలో రేవంత్ కోవర్టులు

**మా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఉంది**
**పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదు**
**అంతర్గత విషయాలు బయట మాట్లాడడం సరికాదు**
**కవిత లేఖపై మీడియా సమావేశంలో స్పందించిన కేటీఆర్**

**హైదరాబాద్ మే 24 (ప్రభాత ఉదయం):** పార్టీ అధినేతకు సూచనలు చేయాలనుకుంటే లేఖలు రాయవచ్చునని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. పార్టీ అధినేతకు లేఖలు రాస్తే తప్పేమి కాదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవిత లేఖపై కెటిఆర్ స్పందించారు. అంతర్గతంగా మాట్లాడే అంశాలు బయట మాట్లాడటం సరికాదని, పార్టీలో అందరం కార్యకర్తలమే..ఇది అందరికీ వర్తిస్తుందని చెప్పారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, కోవర్టులు సమయం వచ్చినప్పుడు వారే బయటపడతారని పేర్కొన్నారు. అన్ని పార్టీల్లోనూ కోవర్టులు ఉంటారని, తమ పార్టీలోనూ సిఎం రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చునని అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా సమీక్ష సమావేశాలు పెట్టాం.. అసెంబ్లీలో ఓడిపోయాం.. ఎలా ముందుకు పోవాలని 17 రోజుల పాటు- వేల మంది కార్యకర్తలతో చర్చించాం. ఆ ప్రాసెస్‌లో చాలా మంది డైరెక్ట్‌గా మైక్‌లో మాట్లాడిన వారు ఉన్నారు. కొంత మంది చిట్టీల మీద రాసిచ్చిన వారు ఉన్నారు. కొంత మంది కేసీఆర్‌కు ఉత్తరం అందించండి అని ఉత్తరాలు ఇచ్చిన వారు ఉన్నారు. మా పార్టీలో ప్రజాస్వామిక స్ఫూర్తి ఉంది. మా పార్టీ అధ్యక్షుడికి ఏవైనా సూచనలు చేయాలను కుంటే ఉత్తరాలు రాయొచ్చు. మా పార్టీలో డెమోక్రసీ ఉంది కాబట్టి.. సూచనలు సలహాలు చేస్తూ అధ్యక్షుడికి లిఖిత



పూర్వకంగా, ఓరల్‌గా ఇవ్వొచ్చు అని కేటీఆర్ పేర్కొన్నారు. పార్టీలో ఏ హోదాలో ఉన్నా.. అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు అంతర్గతంగా మాట్లాడితేనే బాగుంటది. అధ్యక్షుడిని కలిసే అవకాశం ఉంది.. ఆఫీస్ బేరర్స్ ఉన్నారు.. వారిని కూడా కలిసే అవకాశం ఉంది. కాబట్టి కొన్ని విషయాలు అంతర్గతంగానే మాట్లాడితే బాగుంటు-ంది.. ఇది అందరికీ వర్తిస్తుంది. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు.. అందులో రేవంత్ రెడ్డి కోవర్టులు ఉంటే ఉండొచ్చు అని కేటీఆర్ అన్నారు.

## అందాల పోటీల నిర్వాహకులపై
# మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగి అసంతృప్తి

**నిర్వాహకులు వేశ్యలాగా చూశారంటూ ఇంటర్వ్యూ**




**హైదరాబాద్ మే 24 (ప్రభాత ఉదయం):** అందాల పోటీల నిర్వాహకులపై అసంతృప్తితో మిస్ ఇంగ్లండ్ మిల్లా మాగి ఈ పోటీల నుంచి తప్పుకున్నట్లు తెలిసింది. ఆమె హైదరాబాద్‌ను వీడి ఇంగ్లండ్‌కు వెళ్లిపోయినట్లు సమాచారం. వ్యక్తిగత కారణాలతోనే పోటీల నుంచి తప్పుకున్నట్లు నిర్వాహకులకు చెప్పినట్లు తెలుస్తోంది. అయితే, పోటీల నుంచి తప్పుకున్న తెలిసింది. పోటీ నిర్వాహకులు తనను ఓ వేశ్యగా చూస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేసింది. అంతేకాదు తనతో కొందరు అగౌరవంగా ప్రవర్తించారని చెప్పుకొచ్చింది. వినోదం కోసం మమ్మల్ని వీధుల్లో తిప్పారని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు చాలా అసౌకర్యంగా అనిపించిందని చెప్పుకొచ్చింది. అందుకే మనస్తాపంతో పోటీల నుంచి తప్పుకున్నట్లు తన గోడును వెల్లబోసుకుంది. సమాజంలో మార్పు తీసుకురావడానికి, యువతలో స్ఫూర్తి నింపేందుకు నేను అక్కడికి వెళ్లాను. అయితే, అక్కడ పరిస్థితులు వేరు. కొందరిని సంతృప్తి పరిచేందుకు కోతుల్లా ప్రదర్శన ఇచ్చేందుకు మేం అక్కడున్నాం. అలాంటి పరిస్థితుల్లో ఉండాల్సి వస్తుందని నేను కలలో కూడా ఊహించుకోలేదన్నారు.

## బనకచర్లకు అనుమతితో
## తెలంగాణకు
# బీజేపీ ద్రోహం



**మాజీమంత్రి హరీష్ రావు**

**హైదరాబాద్ మే 24 (ప్రభాత ఉదయం):** తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తూ, గోదావరి జలాలను ఎత్తుకు పోయేందుకు ఏపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుంటే, తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు ఏం చేస్తున్నట్లని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిలదీశారు. ఎలాంటి అనుమతులు లేకుండా రూ. 80 వేల కోట్లతో నిర్మించతలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టుకు కేంద్రం 50శాతం నిధులు, మిగతా 50శాతం ఎఫ్‌ఆర్‌బీఎం పరిధి మించి రుణ సమీకరణకు ఏపీకి అనుమతించడం అన్యాయం, అనైతికం అని హరీశ్‌రావు మండిపడ్డారు. విభజన చట్టం ప్రకారం, కృష్ణా లేదా గోదావరి నదులపై కొత్త ప్రాజెక్టులు నిర్మించాలనుకుంటే రివర్ మేనేజ్మెంట్ బోర్డుల అనుమతి అవసరం. కానీ అందుకు విరుద్ధంగా, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని నిబంధనలను ఏపీ ప్రభుత్వం తుంగలో తొక్కుతుంటే అడ్డుకోవాల్సిన కేంద్రం, నిధులిచ్చి సహకరించడం దుర్మార్గం అన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న తీవ్ర అన్యాయం అన్నారు.


# కాళేశ్వరం నిర్మాణంలో భారీ అవకతవకలు

**మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు .. ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**సూర్యాపేట, మే 24 (ప్రభాత ఉదయం):** కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీ అవకతవకలు జరిగాయని ఇరిగేషన్ శాఖ మంత్రి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి బహిరంగంగా ఆరోపించారు. నిజాలు బయటపడేందుకు జస్టిస్ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్టు స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు బ్యారేజీల ఫౌండేషన్‌లోనే లోపాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. హుజూర్‌నగర్‌లో ఇరిగేషన్ శాఖ అధికారులతో ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపేలా ఉన్నాయి. బెరాజీలు కూలిపోయే పరిస్థితి వస్తే ప్రభుత్వంగా విచారణ జరపాల్సిన బాధ్యత మాపై ఉంటుందని మంత్రి అన్నారు.

# మళ్లీ విజృంభిస్తున్న కరోనా



**పలు రాష్ట్రాలలో నమోదవుతున్న కేసులు**

**న్యూఢిల్లీ మే 24 (ప్రభాత ఉదయం):** కరోనా వైరస్ పూర్తిగా తుడిచి పెట్టుకు పోయిందన్న తరుణంలో మరోసారి పంజా విసురుతోంది. తాజాగా దేశంలోని పలు రాష్ట్రాలు ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో వైరస్ కేసులు వెలుగు చూస్తున్నాయి. దిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక సహా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులను గుర్తిస్తున్నారు. మూడేళ్లలో తొలిసారి దిల్లీలో 23 మందికి వైరస్ సోకిందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. దాంతో అన్ని ప్రభుత్వాలు ఆసుపత్రులను అప్రమత్తం చేశాయి. కేసులు నమోదవుతున్నప్పటికీ.. తీవ్రత తక్కువేనని ఇటీవల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది.

# వికసిత భారత్ లక్ష్య సాధనలో తెలంగాణది కీలక భూమిక

మొదటి పేజీ తరువాయి...

నరేంద్ర మోదీకి, భారత సైన్యానికి అభినందనలు తెలిపారు. 1971లో శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వంలో పాకిస్థాన్ ను ఓడించి, ఆ దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చిన చరిత్రను గుర్తు చేశారు. తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన, బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు, ఎస్సీల ఉప వర్గీకరణకు ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసి కార్యాచరణలో పెట్టినట్లు- చెప్పారు. అభివృద్ధిలో, సంక్షేమంలో ఆయా వర్గాలకు న్యాయమైన వాటా ఇవ్వాలన్నది తమ సంకల్ప మన్నారు. అందుకే తెలంగాణలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన చేపట్టాం. బీసీలకు విద్య, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ.. ఈ రెండు చరిత్రాత్మక నిర్ణయాలను దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ అమలు చేయడం గర్వంగా ఉందన్నారు. దేశవ్యాప్త కుల గణనకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు. కులగణనలో తెలంగాణ అనుభవాలను పంచుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. 2028 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర ఉండేలా విధానాలు రూపొందించినట్లు- సీఎం ప్రకటించారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు, మహిళా సంఘాలకు పాఠశాలల నిర్వహణ, శిల్పారామంలో 100 స్టాళ్లతో మహిళా బజార్ అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. సోలార్ పవర్ జనరేషన్ లోనూ భాగస్వామ్యం కల్పించి మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించే కార్యక్రమాలు అమలు చేశామన్నారు. మన దేశ భవిష్యత్తు మన యువత. తెలంగాణ రాష్ట్ర సాధనలో యువతదే కీలక పాత్ర. అందుకే యువత ఆశయాల సాధనకు అనుగుణంగా యూత్ పాలసీ అమలు చేస్తున్నాం. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం, ప్రైవేటు- రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఒకవైపు మానవ వనరులకు డిమాండ్ పెరుగుతున్నా మరోవైపు నిరుద్యోగ సమస్య నెలకొంది. నైపుణ్యాల కొరతే ఈ అంతరానికి కారణమని గుర్తించాం. అందుకే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ-, స్పోర్ట్స్ యూనివర్సిటీ-, పోలీస్ స్కూల్, ఇంటిగ్రేటె-డ్ మోడల్ స్కూల్స్, ఐటీఐలను అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరించి స్కిల్ శిక్షణ ఇస్తున్నామని సీఎం వివరించారు. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన, వాటికి అడ్డుకట్ట వేయటంలో139 దేశాల్లో తెలంగాణ నెంబర్-1 స్థానం సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు రూ.5 లక్షల స్వయం ఉపాధి పథకాన్ని జూన్ 2 నుంచి ప్రారంభిస్తామన్నారు. దేశానికి రైతే వెన్నెముక అని, ఆ వెన్నెముక కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతుల ఆత్మహత్యలకు అప్పులే ప్రధాన కారణం. వారిని అప్పుల ఊబి నుండి బయటకు తేవడం, తిరిగి ఆ ఊబిలోకి జారిపోకుండా నిలబెట్టాలన్న లక్ష్యాలతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణలో 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి వారిని రుణ విముక్తులను చేశాం. సాగు కోసం రైతు మళ్లీ అప్పుల పాలు కాకూడదన్న ఉద్దేశంతో ఎకరాకు రూ.12 వేల రైతు భరోసా సాయం చేస్తున్నాం. బియ్యానికి మద్దతు ధరకు అదనంగా క్వింటాల్ కు రూ.500 చెల్లించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తున్నాం. రైతుకు చేదోడుగా ఉండే వ్యవసాయ కూలీకి రూ.12 వేల ఆర్థిక సాయం చేస్తున్నాం. ఈ రోజు వరి ఉత్పత్తిలో దేశంలో తెలంగాణ నెంబర్ వన్ గా ఉంది. గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ఉత్పత్తిని సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచాం. ఈ నేపథ్యంలో రైతుల కోసం చేసే వ్యయాన్ని సంక్షేమ కోణంలో కాక... ఆహార సంపద సృష్టికి పెడుతున్న పెట్టుబడిగా చూడాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. 2047 నాటికి ఇండస్ట్రీ, ఇన్ ఫ్రా విషయంలో అంతర్జాతీయ నగరాల సరసన తెలంగాణను నిలబెట్టే భవిష్యత్తు లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ ఎంచుకున్నట్లు చెప్పారు. ఈ లక్ష్య సాధనలో తొలి అడుగుగా.. ఏడాదిన్నర కాలంలో అమెరికా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా, దావోస్ లలో పర్యటించి రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తాన్ని మూడు జోన్లుగా విభజించి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని, తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ తెలంగాణగా విభజించి వృద్ధి సాధిస్తామన్నారు. తెలంగాణలో కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ విభాగాల్లో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్, మెట్రో రైల్ సెకండ్ ఫేజ్, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మాన్యుఫాక్చరింగ్ హబ్, అగ్రిబేస్డ్ పరిశ్రములు ఏర్పాటు- చేస్తామన్నారు. సబర్మతీ రివర్ ఫ్రంట్, గంగా పునరుద్ధరణ ప్రాజెక్ట్ మాదిరిగా తెలంగాణలో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉందని, మెట్రో సెకండ్ ఫేజ్, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులు ప్రస్తుతం డీపీఆర్ ల స్టేజ్ లో ఉన్నాయి.

# టీమిండియాలా పనిచేద్దాం



మొదటి పేజీ తరువాయి...

రాష్ట్రాలముఖ్యమంత్రులు, గవర్నర్లు హాజరవ్వాలి. కానీ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గతంలో లాగానే ఈ కౌన్సిల్‌కి హాజరవ్వలేదు. ఢిల్లీలోని భారత్ మండపంలో ఈరోజు నీతి ఆయోగ్ కి సంబంధించి కీలక సమావేశం జరిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జరిగిన ఈ సమావేశంలో 2047 వరకు అభివృద్ధి చెందిన భారతదేశ ప్రణాళికలపై చర్చించారు. ఈ సమావేశానికి ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు కూడా హాజరయ్యారు. ప్రధాని మోడీ వారితో టీ-తాగుతూ చర్చిస్తున్న ఫొటోలు కనిపించింది. జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతోనూ ప్రధాని మోడీ ముచ్చటించారు. ప్రతిపక్ష ముఖ్యమంత్రులను ప్రధాని మోడీ ఆప్యాయంగా పలకరించారు. మరో ఫొటోలో ప్రధాని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులను కలిసిన దృశ్యం కనిపించింది. చంద్రబాబు నాయుడు ఎన్డీఏ కూటమిలో భాగం. కానీ ప్రధాని మోడీ, ఎంకే స్టాలిన్‌కి మధ్య ఇటీవలి భాషా వివాదంపై వాడీవేడి రాజకీయం రాజుకున్న విషయం తెలిసిందే. భాషా వివాదంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కఠిన వైఖరి తీసుకున్నారు. చంద్రబాబు నాయుడు ఈ అంశంపై మిశ్రమ వైఖరిని కనబర్చినట్లు అనిపించింది. అయితే, నీతి ఆయోగ్ సమావేశం తర్వాత భారత్ మండపంలో ఇద్దరు నాయకులు ప్రధాని మోడీతో చాలా ఆప్యాయంగా కనిపించారు. ముచ్చట్లు పెడుతూ నవ్వులు పూయించారు. మరో ఫొటోలో కాంగ్రెస్ పాలిత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ ప్రధాని మోడీని కలిసిన దృశ్యాలు ఉన్నాయి. ఈ చిత్రంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా కనిపిస్తున్నారు. ప్రధాని మోడీ సీఎం రేవంత్ రెడ్డిని ఆప్యాయంగా పలకరించారు. ఈ సమావేశంలో ప్రధాని మోడీ రాష్ట్రాలకు ఓ విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి వేగాన్ని పెంచాలని, కేంద్రం, రాష్ట్రం కలిసి పనిచేస్తే ఏ లక్ష్యం అయినా అసాధ్యం కాదని ప్రధాని అన్నారు. ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

# ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్

**వరంగల్ ఎంపీ కడియం కావ్య**

**మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలి**

**విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి**



వరంగల్ మే 24 ,(ప్రభాత ఉదయం బ్యూరో) ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉంటుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. భీమారం స్కిల్ స్టాక్ ఇంటర్ నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశ కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని, తాను నేర్చుకుంటూ విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులలో గుణాత్మకమైన మార్పు సాధించవచ్చునన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. సమాజ స్థాపనలో విద్యార్థులను ఉత్తమమైన, ఆదర్శనీయమైన విద్యార్థులుగా సిద్ధం చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు ఉత్తమ విద్యార్థులను తయారు చేయగలుగుతారని, సామర్థ్యాల పెంపుకై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఉపాధ్యాయుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, నూతన విషయాలను తెలియజేస్తాయని, ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో అందిస్తున్న అంశాలను పాఠశాల స్థాయికి తీసుకెళ్లి విద్యార్థుల్లో ఆశించిన మార్పుల సాధన లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్జెడి సత్యనారాయణ రెడ్డి హన్మకొండ డిఇఓ వాసంతి, ఎసిపి సైదులు, కోఆర్డినేటర్లు శ్రీనివాస్, సుదర్శన్, డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


## టిపిసిసి ప్రెసిడెంట్ జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు



వరంగల్ మే 24,( ప్రభాత ఉదయం బ్యూరో) తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ అధ్యక్షుడు %డ%ఎమ్మెల్సీ గుమ్మా మహేష్ కుమార్ గౌడ్ 59వ జన్మదిన సందర్భంగా హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ చోటే, రైతు రాజు, కందుకూరి పూర్ణచందర్, రూపురెడ్డి సాయిరెడ్డి, పోలేపాక అశోక్, కర్ర హరీష్ రెడ్డి, పొన్నాల రఘు, రాజేష్, బిజిలి సంపత్ బత్తుల స్వాతి, యూత్ నాయకులు సింగారపు బాబ్జి, సౌరం చరణ్, తో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గద్వాల వాసి శివ కేశవరెడ్డి ఎంబిఏలో డాక్టరేట్





గద్వాల జిల్లా ప్రతినిధి, మే24(ప్రభాత ఉదయం)జిల్లా కేంద్రానికి చెందిన కె. కౌసల్య – విజయమోహన్ రెడ్డి ల రెండవ సంతానం అయిన శివ కేశవరెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ లో ఎంబిఏ విభాగంలో పి హెచ్ డి పూర్తి చేశారు. "భారతదేశంలో వ్యవసాయ క్రెడిట్: తెలంగాణ రాష్ట్రంలోని ఎంపిక చేసిన ప్రభుత్వ మరియు ప్రైవేట్ బ్యాంకుల అధ్యయనం" అనే అంశంపై ప్రొఫెసర్ వి. శేఖర్ పర్యక్షణలో పరిశోధన చేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగం శివకేషవ రెడ్డికి పిహెచ్ డి పట్టా ప్రధానం చేసిన్నట్లు ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా కేషవరెడ్డి కుటుంబ సభ్యులు జిల్లా వాసులు శుభాకాంక్షలు తెలుపుతూ... వ్యవసాయ రంగంపై పరిశోదనలు చేయడం రైతులకు ఎంతో మేలు కలుగుతుందని వ్యవసాయ కుటుంబం లో పెరిగిన శివకేషవ రెడ్డి రైతులకు మేలు చేసే అంశాలపైన పరిశోధన చేయడం సంతోషం అని తెలిపారు.



# ప్రతి ఇంటికి స్వచ్ఛమైన పాలన అందించడమే విజయ డైరీ ప్రధాన లక్ష్యం

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

వరంగల్ మే 24, ( ప్రభాత ఉదయం బ్యూరో): విజయ డెయిరీ యొక్క ప్రధాన లక్ష్యం ప్రతి ఇంటికి స్వచ్ఛమైన పాలను అందించడమేనని వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అన్నారు. వరంగల్ లోని విజయ డైరీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్రంలోని పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయ డైరీ పాలు - పాల పదార్థాల నూతన ఉత్పత్తుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా విజయ డైరీ నూతన పాల పదార్థాలను ఎంపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ సహకార రంగంలో కూడా మెరుగైన సేవలు అందించేందుకు కేంద్రంతో అనుసంధానం చేసే రీతిలో తాను చొరవ తీసుకుంటున్నట్లు ఎంపీ వివరించారు. వరంగల్ లో విజయ డైరీ కొత్త ప్లాంట్ ఏర్పాటు కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో రైతే రాజు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే లోటు బడ్జెట్ అధిగమించి అన్ని సమస్యలను తీరుస్తుందని వెల్లడించారు. ప్రస్తుతం విజయ డైరీ నూతన ఉత్పత్తులు సామాన్య ప్రజలు వినియోగించుకునే విధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ డెయిరీ డెలవప్‌మెంట్ సొసైటీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, జనరల్ మేనేజర్ మల్లయ్య, మధుసూదన్, విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న బీసీ పొలిటికల్ జెఎసి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న యాదవ్

# జనభేరి బహిరంగ సభకు మహిళలు తరలిరావాలి

**జిల్లా అధ్యక్షురాలు స్వప్న యాదవ్**

కొత్తకోట,మే24(ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కారం... హక్కుల సాధనకై బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించతలపెట్టిన "జనభేరి" బహిరంగ సభకు మహిళలు పెద్ద ఎత్తున తరలిరావాలని బీసీ పొలిటికల్ జెఎసి మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న యాదవ్ పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జనభేరి బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, జిల్లాలోని అన్ని సమస్యలపై పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాచాల యుగంధర్ గౌడ్ అని, జనభేరి సభలో మహిళల సమస్యలపై కూడా ప్రధానంగా ప్రస్తావిస్తామన్నారు. జిల్లాలోని అన్ని మండలాల నుంచి మహిళలు తరలివచ్చి రాచాల యుగంధర్ అన్నకు మద్దతు పలకాలని కోరారు. జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి మరియు జానులిరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, దుప్పల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి వైఖరితో సమాఖ్య వ్యవస్థకు నష్టం: సిపిఎం



గద్వాల జిల్లా ప్రతినిధి ,మే24(ప్రభాత ఉదయం) బిజెపి వైఖరితో దేశంలో సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర నష్టం జరుగుతున్నదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ శ్రీరాం నాయక్ యంవి రమణ అన్నారు శనివారం జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యులు ఏ.పరం జ్యోతి సభాద్యాక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ మౌలిక లక్షణమైన కేంద్ర రాష్ట్ర ల మధ్య సంబంధాలను బలోపేతం చేసే సమాఖ్య వ్యవస్థకు తూట్లు పొడిచే విధంగా కేంద్రం వ్యవహరిస్తున్నదని విమర్శించారు దేశం మొత్తానికి ఒక్క దక్షిణ భారత దేశం మాత్రమే 60 శాతం పన్నుల రూపంలో ఆదాయాన్ని అందిస్తున్నదని, కేంద్ర ప్రభుత్వం మాత్రం దక్షిణాది రాష్ట్రాలకు 20 శాతానికి మించి ఆదాయాన్ని తిరిగి ఇవ్వడం లేదని విమర్శించారు సంపదని సృష్టించేది ఒకరితే ప్రతి ఫలాలు మాత్రం ఇతరులు అనుభవిస్తున్నారని విమర్శించారు ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలో చట్ట సభలు ఆమోదించిన చట్టాలు బిల్లులు సైతం గవర్నర్ వ్యవస్థ ద్వారా అడ్డుకుంటున్నారని,నిధుల కేటాయింపులో కూడా వివక్ష చూపుతున్నారని విమర్శించారు దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం ఆకలి దారిద్ర్యం నిరుద్యోగం ఆర్థికమాంద్యం నుండి తప్పించుకోవడానికి బిజెపి తన విద్వేష, విభజన రాజకీయాలను కొనసాగిస్తున్నదని విమర్శించారు రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు తమకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతుంటే ముఖ్యమంత్రి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు ఆర్థిక పరిస్థితి గురించి అంచనా వేయకుండానే ప్రజలకు హామీలు ఇచ్చారా అని ప్రశ్నించారు ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలును వేగవంతం చేయకపోవడం వల్ల అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అకాల వర్షాల వల్ల జిల్లాలో నష్టపోయిన పశు పోషకుల రైతుల కుటుంబాలను అధికార యంత్రాంగం క్షేత్ర స్థాయిలో పర్యటించి నష్టాన్ని అంచనా వేసి వెంటనే వారికి పరిహారం అందించాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాసు జి.రాజు మద్దిలేటి ఉప్పేర్ నరసింహ నర్మద ఈదన్న తదితరులు పాల్గొన్నారు.

# రైతుముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమానికి అనూహ్య స్పందన

### వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య
### 600 గ్రామాల్లో 37,000 రైతులతో అవగాహన కార్యక్రమం
### రైతుల్లో అసంతృప్తి లేదు.. కానీ చేయాల్సింది చాలా ఉంది




బుద్వేల్, మే 24 (ప్రభాత ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ శాఖ సహకారంతో నిర్వహిస్తున్న వినూత్న కార్యక్రమం 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' రాష్ట్రవ్యాప్తంగా నిరాటంకంగా, విజయవంతంగా సాగుతోంది. మే 5వ తేదీన వికారాబాద్ జిల్లా ధరూర్ లో ఈ కార్యక్రమాన్ని శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి, వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ అల్దాస్ జానయ్య లాంచనంగా ప్రారంభించారు. ఆరోజు నుండి ఈ కార్యక్రమం నేటి వరకు 600 గ్రామాల్లో నిర్వహించగా సుమారు 31,000 మంది పురుషులు, 6,000 మంది మహిళలు పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో మొత్తం 37,000 మంది రైతులతో శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ విద్యార్థులు ముఖాముఖిగా మాట్లాడారు. ఇప్పటివరకు ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లురవి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి .చిన్నారెడ్డి, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు, ఎమ్మెల్సీలు, సుమారు 25 మంది శాసనసభ్యులు, వివిధ స్థాయి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అదేవిధంగా శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ విద్యార్థులతో పాటు వారంలో ఒకరోజు ఉపకులపతి, ఇతర విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, విద్యార్థులు, వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు, అభ్యుదయ రైతులు, రైతు గ్రూపులు, సంఘాల ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా ఆరు అంశాలైన తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించడం, అవసరం మేరకే రసాయనాలను వాడి నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడడం, వివిధ ఇన్ పుట్స్ కొనుగోలుకు సంబంధించిన రశీదులని భద్రపరచుకోవడం, సాగునీటిని ఆదా చేయడం, పంట మార్పిడులను పాటించి సుస్థిరాదాయాన్ని పొందడం, చెట్లను నాటి పర్యావరణాన్ని రక్షించడం వంటి వాటిపై శాస్త్రవేత్తలు, వ్యవసాయ విద్యార్థులు రైతాంగానికి అవగాహన కల్పిస్తున్నారు. అలాగే రైతులు అడుగుతున్న అనేక సందేహాలను శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమంలో నివృత్తి చేస్తున్నారు.

**ఉపకులపతి సమీక్ష :**

మూడు వారాలుగా సాగుతున్న 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం పై ఉపకులపతి అల్దాస్ జానయ్య ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ కార్యక్రమానికి రైతాంగం నుంచి మంచి స్పందన వస్తుందని వివరించారు. ప్రభుత్వం రైతాంగానికి అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రస్తుత వ్యవసాయ పరిస్థితుల పై రైతాంగంలో ఎటువంటి అసంతృప్తి లేదని జానయ్య స్పష్టం చేశారు. అయితే మారుతున్న వాతావరణ పరిస్థితులు, అకాల వర్షాల కారణంగా రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతుందని తెలిపారు. అలాగే ఇంకా కొన్ని వ్యవసాయ అంశాలకి ప్రభుత్వపరంగా ప్రోత్సాహం ఇవ్వవలసిందిగా రైతులు కోరుతున్నారని జానయ్య అన్నారు. ముఖ్యంగా ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల ఎదురయ్యే నష్టాల్ని అధిగమించేందుకు తెలంగాణ ప్రభుత్వం పంటల బీమా సదుపాయం ప్రవేశపెట్టాలని రైతులు కోరుకుంటున్నారని, అలాగే చిన్న, సన్నకారు రైతులకి ఆధునిక వ్యవసాయ పనిముట్లని మరియు పచ్చి రొట్ట విత్తనాలను రాయితీపై అందించాలని, విస్తృతంగా భూసార పరీక్షలు నిర్వహించాలని రైతాంగం కోరుకుంటున్నారని అల్దాస్ జానయ్య వివరించారు. ఇదే స్ఫూర్తితో రైతు సోదరులు, మహిళలు, అభ్యుదయ రైతులు, రైతు గ్రూపులు, సంఘాల ప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీన్ని ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఉపకులపతి కోరారు.



ఉపాధ్యాయ శిక్షణ ముగింపు సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ ఎం ఈ ఓ శంకర్ రాథోడ్

## ముగిసిన ఉపాధ్యాయ శిక్షణ

బుద్వేల్, మే 24(ప్రభాత ఉదయం) : శిక్షణలో నేర్చుకున్న ప్రతి అంశాన్ని ఆచరణలో పెట్టి ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల్లో విద్యార్థుల శాతాన్ని పెంచడానికి, నాణ్యమైన విద్య నందిం చడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని, శిక్షణ కార్యక్రమం కోర్సు డైరెక్టర్, రాజేంద్రనగర్ మం డల విద్యాధికారి శంకర్ రాథోడ్ అన్నారు. ఐదు రోజుల పాటు ఉప్పర్పల్లిలో నిర్వహించిన ఉ పాద్యాయ శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. రీసోర్స్ పర్సన్లుగా వ్యవహరించిన శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మహేశ్వర్, మహేశ్, రోహిణి, సంతోషీ, అనిల్ లు శిక్షణ లో చక్కగా ఉపాధ్యాయులకు తర్ఫీదు ఇచ్చారన్నారు. ప్రతి అంశాన్ని పాటిస్తు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శాతాన్ని పెంచాలన్నారు.



మైలార్ దేవుపల్లి లో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యటన

## మైలార్దేవుపల్లి బస్తీలో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యటన

బుద్వేల్, మే 24(ప్రభాత ఉదయం): మైలార్దేవుపల్లి బస్తీలో శనివారం స్థానిక కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి , జలమండలి డీజీఎం రేణుక తో కలసి పర్యటించారు. బస్తీలో ఎక్కడ మ రుగునీరు నిల్వ ఉండకుండ చూడాలని, మంచినీటి లో డ్రైనేజీ నీరు కలువకుండ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మైలార్దేవుపల్లిలో మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించడానికి అధికారులు బస్తీలలో పర్యటించాలన్నారు. తనను రెండు పర్యాయాలు కార్పొరేటర్ గా గెలిపించిన ప్రజల అవసరాలను తీర్చుడానికి నిరంతరం కృషి చేస్తున్నానని, ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో జలమండలి సూపర్వైజర్ లోక్ నాథ్, రవి నాయక్, స్థానిక నాయకులు రావుల భాస్కర్, మన్మోహన్ రెడ్డి , ఎన్ను శ్రీనివాస్ రెడ్డి , రాజేశ్, బాలెరెడ్డి, రవీందర్, అనిల్, శంకర్ రెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఆర్ఆర్‌లో విత్తన మేళా వాయిదా

బుద్వేల్, మే 24(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్) ఆధ్వర్యంలో మే 27న నిర్వహించాల్సిన విత్తన మేళా, డీఆర్ఆర్ ధాన్ 75 విత బినాల అమ్మకం రద్దు చేయడం జరిగిందని, ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు ఓ ప్రకటనలో తెలిపారు. రైతులకు కలిగిన ఈ అసౌకర్యానికి తీవ్రంగా చింతిస్తున్నామన్నారు.

# బంజారాహిల్స్‌లో బెల్లెజా పోటీ సీజన్ 2 ఘనంగా ప్రారంభం

రాజేంద్రనగర్,మే24(ప్రభాత ఉదయం) అందం,ఆత్మవిశ్వాసం,ప్రతిభకు వేదికగా నిలిచే ప్రతిష్టాత్మక బెల్లెజా పోటీ సీజన్ 2 అధికారికంగా ప్రారంభమైంది.మహిళా సాధికారత,ఫ్యాషన్‌ను ప్రోత్సహించడమే లక్ష్యంగా వీ2వీ ఈవెంట్స్ మీడియా వ్యవస్థాపకురాలు,సీఈఓ వందన దాసరి ఈ పోటీని నిర్వహిస్తున్నారు.హైదరాబాద్ కు చెందిన ప్రముఖ వ్యవస్థాపకురాలు,సాంస్కృతిక న్యాయవాది అయిన వందన దాసరి,దక్షిణాదిలో మహిళలకు అద్భుతమైన అవకాశాలను కల్పిస్తున్నారు.ఈ పోటీకి జాతీయ షో-కోచ్‌గా వ్యవహరిస్తున్న డాక్టర్ సుధా జైన్ సృజనాత్మక రూపకల్పనే శారు.అందం,ఆత్మవిశ్వాసం,ప్రతిభ ద్వారా మహిళలను శక్తివంతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని ఆమె తెలిపారు.తెలంగాణతో పాటు ప్రపంచవ్యాప్తంగా చేనేతను ప్రోత్సహించడంలో డాక్టర్ సుధా జైన్



క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు.ఈ సీజన్‌లో మిస్స్,మిసెస్ విభాగాలలో అసాధారణ మహిళలను వెలికితీయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.వారికి తమ



నైపుణ్యాలు,వ్యక్తిత్వాలను ప్రదర్శించడానికి ఒక ఉన్నతమైన వేదికను అందించనున్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ నిపుణులు,శిక్షకులు పాల్గొని,గ్రాండ్ ఫినాలేకు ముందు ఫైనలిస్టులకు మెంటారింగ్,శిక్షణ అందిస్తారు.ఈ గ్రాండ్ ఫినాలే ఆగస్టు 10,2025న తాత్కాలికంగా షెడ్యూల్ చేయబడింది.ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ మహిళా వింగ్ అధ్యక్షురాలు పట్లోల రూప రెడ్డి,ప్రముఖ డబ్బింగ్,వాయిస్ ఓవర్ ఆర్టిస్ట్,శాస్త్రీయ కర్ణాటక గాయని శ్రీవల్లి దేవసేన,ఈ-మ్యాగజైన్ భాగస్వామి డీ-ఆర్టిస్ట్ ఆర్టిఫెక్స్ నిర్వాహక కమిటీని అభినందించారు.ఈ కార్యక్రమానికి కమ్యూనిటీ నుండి లభించిన విస్తృత మద్దతు,పోటీ యొక్క సమగ్ర స్ఫూర్తిని ఇది ప్రతిబింబిస్తుంది.నేటి ప్రారంభోత్సవానికి ఏఎంసీఎస్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు,సీఈఓ కార్తీక్ తో పాటు బెల్లెజా పోటీ సీజన్ 1 విజేతలు హాజరయ్యారు.బెల్లెజా పోటీ బలం,గాంభీర్యం,అవకాశాలకు ప్రతీకగా నిలుస్తుందని,పాల్గొనే వారందరికీ ఇది ఒక స్ఫూర్తిదాయకమైన ప్రయాణం అవుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.





## శనీశ్వర దేవుడిని ఆరాధించడం వల్ల జీవితంలో సుఖ సంతోషాలు: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### శనీశ్వరుడి పూజల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్,మే24(ప్రభాత ఉదయం ) శనీశ్వరుడి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.శంషాబాద్ మండలం మదనపల్లి గ్రామంలో శంకర్ రాజు ముఖియా దేవాలయ చైర్మన్ ఆధ్వర్యంలో శనివారం శని త్రయోదశి సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ శనికి తైలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...శనీశ్వర దేవుడిని ఆరాధించడం వల్ల జీవితంలో సుఖ సంతోషాలు కలుగుతాయన్నారు.శనీశ్వరుడి అనుగ్రహం వల్ల మనిషికి కీర్తి,ఐశ్వర్యం లభిస్తాయి అని తెలిపారు.



ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుర్తింపు సంఘం ఎన్నికలలో గెలిచిన అధ్యక్షులు ఎం.శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎస్.జయరాం, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం.రాజు, కోశాధికారి ఎస్ కె నజీర్ తో పాటు ఉపాధ్యక్షులు దశరథ్, జాయింట్ సెక్రటరీ జి.పరమేశ్, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.రవీందర్ రెడ్డి, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శి ఎం.సంజీవరెడ్డి, సాంకేతిక కార్యదర్శి జి.సులోచన లను శనివారం బుద్వేల్ కుసుమ హరనాథ బాబా మందిరం అధ్యక్షుడు కె. శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మందిరం సలహాదారులు జి.అంజయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు. - బుద్వేల్, ప్రభాత ఉదయం



ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

## ఉచిత వైద్య శిబిరం

బుద్వేల్, మే 24(ప్రభాత ఉదయం) : బుద్వేల్ లో రాఫా ప్రకృతి వైద్యం, యోగా ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ ప్రారంభించారు. ఆనంతరం ఆయన వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పేదలకు వైద్య సేవలను ఉచితంగా అందిచడం సంతోషకరమన్నారు. ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కొత్త ప్రభాకర్ రెడ్డి, రగడంపల్లి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

**పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్బంగా కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే :**

పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా శనివారం బుద్వేల్ లో కాంగ్రెస్ నాయకులతో కలసి ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కేక్ కట్ చేశారు. పారిశుధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొక్క ప్రభాకర్రెడ్డి, రగడంపల్లి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.



నీటి మోటారు ను సీజ్ చేసిన జలమండలి అధికారులు

## నల్లాలకు మోటార్లు బిగిస్తే సీజ్ చేస్తాం

బుద్వేల్, మే 24(ప్రభాత ఉదయం) : రాజేంద్రనగర్ డివిజన్ జలమండలి పరిధిలోని ఉప్పర్ పల్లి న్యూ ఫ్రెండ్స్ కాలనీ ఫేజ్-1లో నల్లాకు బిగించిన మోటారును శనివారం జలమండలి మేనేజర్ శ్రావ్యరెడ్డి సీజ్ చేశారు. గత కొన్ని రోజులుగా నల్లాలకు మోటార్లు బిగించవద్దని ప్రజలలో అవగాహన కల్పిస్తున్నారు. అయినా కొన్ని చోట్ల నల్లాలకు మోటార్లు బిగిస్తునే ఉన్నారు. దీంతో శనివారం తనిఖీలు నిర్వహించిన జలమండలి మేనేజర్ శ్రావ్యరెడ్డి, వర్క్ ఇన్స్ పెక్టర్ జావీద్, మహేశ్ సింగ్, వర్క్ ఇన్స్ పెక్టర్ లు పెంటారెడ్డి, మల్లేశ్, కేశవ్ లు ఓ మోటారును సీజ్ చేశారు.



దేశాల భూపాల్ ను సన్మానిస్తున్న మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు

## దేశాల భూపాల్‌కు సన్మాణం

బుద్వేల్, మే 24(ప్రభాత ఉదయం) : తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ గా నిమియుతులైన రాజేంద్రనగర్ ఇంద్రారెడ్డినగర్ ప్రాంతానికి చెందిన దేశాల భూపాల్ ను శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో సన్మానిం చారు. దేశాల భూపాల్ న్యాయవాధిగా సేవలందించడంతో పాటు మామిడిపూడి వెంకటరం గయ్య ఫౌండేషన్ లో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం పనిచేశారని, అనేక మందికి న్యాయ సలహాలు అందించారని గుర్తు చేసుకున్నారు. దేశాల భూపాల్ ను సన్మానించిన వారిలో జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం, ప్రధాన కార్యదర్శి దాసరి రమేశ్, కోశాధికారి ఎం.శ్రీనివాస్, నాయకులు వనం నర్సింహ్మా మాదిగ, క్యాసారం శంకర్ రావు మాదిగ, పి.జీవన్ దాస్, సోమారం రాజ్ కుమార్ , పలుగుచెరువు మహేశ్, ఎన్.వెంకటేశ్, టీఆర్ శ్రీరాములు, గోల్కొండ రాజ్ కుమార్, .పంబాల రాజు, పత్యాత నర్సింహ్మా, పి.మోహన్ రావు, గోల్కొండ యాదయ్యా, అనుముల జాన్ పాల్, గడ్డం సామేల్, వీర్లపల్లి నవీన్, గొడుగు సంజీవ తదితరులు పాల్గొన్నారు.



పద్మశ్రీ మాడుగుల నాగఫణి శర్మను సన్మానిస్తున్న ప్రణవ భక్త సమాజం సభ్యుల

## ప్రణవం అంటే ఓంకారం.... ఓంకారంతోనే సృష్టి

### ప్రణవభక్త సమాజం శతాబ్ది ఉత్సవాలలో మాడుగుల నాగఫణి శర్మ

బుద్వేల్, మే 24(ప్రభాత ఉదయం): వందేళ్ల నుంచి నిరాటకంగా ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న హైదర్ గూడ ప్రణవభక్త సమాజం అందరికి మార్గదర్శకంగా నిలిచిందని పద్మశ్రీ అవార్డు గ్రహీత, సహస్రావధాని మాడుగుల నాగఫణి శర్మ అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ పరిధిలోని హైదర్ గూడ లో 105 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన ప్రణవభక్త సమాజం అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏక శత పంచోత్తర మహోత్సవాలలో ఆయన శనివారం పాల్గొన్నారు. ఆధ్యాత్మిక ప్రవచనాలతో భక్తులను అలరించారు. ప్రణవం అంటే ఓంకారమని..... ఓంకారంతోనే సృష్టి అంతా ఇమిడి ఉందన్నారు. ఇంత గొప్ప పదంతో ఆధ్యాత్మిక బంధం ఏర్పరుచుకున్న ప్రణవభక్త సమాజం నిజంగా గొప్ప సంస్కృతికి శ్రీకారం చుట్టిందని ప్రశంసించారు. వందేళ్ల కిందటే ప్రణవంతో మహా ఆధ్యాత్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన నాటి పెద్దలు ఎంతో అభినందనీయులని, వారి ఆలోచన విధానం అనిర్వచనీయమైనదని అభినందించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక చైతన్య కార్యక్రమాలను చేపడతున్న ప్రణవభక్త సమాజం ఎప్పటికీ సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రణవభక్త సమాజం మాడుగుల నాగఫణి శర్మను ఘనంగా సత్కరించింది. ప్రణవభక్త సమాజం అధ్యక్షులు మోండ్ర నర్సింహ్మా, ప్రధాన కార్యదర్శి పుస్తకాల అశోక్, ఉపాధ్యక్షులు బర్ల మల్లారెడ్డి, సంయుక్త కార్యదర్శి కొండమీది హరినాథ్, కోశాధికారి ఎస్.బి హరినాథ్, ముఖ్య సలహదారులు ఎన్.మల్లారెడ్డి, కొలన్ సుబాష్ రెడ్డి, మ్యాడం రామేశ్వర్ రావు, మోండ్ర కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. శనివారం జరిగిన ప్రణవభక్త సమాజం శతాబ్ది ఉత్సవాలలో వివిధ ఆశ్రమాల ఆదిపతులు శ్రీ శంకరానందగిరి స్వామి, వీరానంద బ్రహ్మచారి ప్రవచనములు భక్తులను అలరింపచేశాయి. ఈ సందర్భంగా హైదర్ గూడ (హైం దవనగర్) కు చెందిన 30 మంది పుర ప్రముఖులను ప్రణవభక్త సమాజం అధ్వర్యంలో ఘనంగా సన్మాణం చేశారు. రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్ క్యాస్ట్రో, అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు లను సైతం ఈ సందర్భంగా సన్మానించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో వందల సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



గద్వాల జిల్లా ప్రతినిధి, మే24 (ప్రభాత ఉదయం)ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను పూర్తిచేసి, పరిశీలించిన జాబితాను వెంటనే జిల్లా స్థాయికి సమర్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అన్నారు.శనివారం ఐ.డి.ఓ.సి. కాన్ఫరెన్స్ హాల్‌లో ఇందిరమ్మ ఇండ్లు,రాజీవ్ యువ వికాసం పథకం పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండలాలు, మున్సిపాలిటీల వారీగా ఇందిరమ్మ ఇళ్ల అర్హులైన లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు.

అర్హుల వివరాల జాబితాను వెంటనే అందజేయాలని అన్నారు. పైలట్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, సంబంధిత ఎ.ఈ.లు క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పర్యవేక్షించాలన్నారు.ఎ.ఈ లు పంచాయితీ కార్యదర్శులతో సమన్వయం చేసుకుంటూ లబ్ధిదారులు నిర్మాణం పనులను ప్రారంభించుకొనే విధంగా ప్రోత్సహించాలని ఆదేశించారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో, ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.వర్షాల కారణంగా వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉన్నందున,అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలనను జాప్యం లేకుండా వేగవంతంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో ఎంపిక జరగాలని అన్నారు. లబ్ధిదారుల వివరాల సాఫ్ట్ కాపీని బ్యాంకులకు వెంటనే పంపించాలని,అలాగే సెక్టార్ వారీగా నాన్ లింకేజ్ బ్యాంకింగ్ వివరాలతో జాబితా సిద్ధం చేయాలని ఎంపీడీఓలకు సూచించారు. సోమవారంలోపు లబ్ధిదారుల బ్యాంక్ వివరాల నిర్ధారణను పూర్తి చేసి,తుది జాబితాను జిల్లా కార్యాలయానికి సమర్పించాలని అన్నారు.

అధికారులు,బ్యాంకర్లు పరస్పర సమన్వయంతో పని చేసి, నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు,ఈ.డి ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు, ఎల్డీయం శ్రీనివాస రావు, పి.డి హౌ సింగ్ శ్రీనివాసులు,మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు,స్పెషల్ ఆఫీసర్లు,తదితరులు పాల్గొన్నారు.



మధుసూదన్ రెడ్డికి పుష్పాంజలు ఘటిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

# ఘనంగా జనంపల్లి మధుసూదన్ రెడ్డి ప్రథమ వర్ధంతి

## నివాళులర్పించిన పలువురు నేతలు

కూకట్‌పల్లి,మే 24 (ప్రభాత ఉదయం) రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి సోదరుడు జనంపల్లి మధుసూదన్ రెడ్డి ప్రథమ వర్ధంతి కొత్తపల్లి గ్రామం, వనపర్తి జిల్లా లో కురుమూర్తి స్వామి దేవాలయ మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, చిల్డ్రన్ వెల్ఫేర్ చైర్మన్ సీత దయాకర్, అరవింద్ రెడ్డి, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, స్థానిక వివిధ పార్టీల నాయకులు పాల్గొని మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జె పురేందర్ రెడ్డి, జే భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు, మిత్రులు, అధిక సంఖ్యలో పాల్గొని నివాళు లర్పించారు.



# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్సై

కూకట్‌పల్లి,మే 24 (ప్రభాత ఉదయం) లంచం తీసుకుంటూ ఓ ఎస్సై ఏసీబీకి చిక్కిన సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషనులో చోటు చేసుకుంది. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బల్కంపేటకి చెందిన జారీ కమల్ బ్యాండ్ సిబ్బంది జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ శుభకార్యకానికి హాజరై బ్యాండ్ వాయించారు. కాగా శబ్ద కాలుష్యానికి పాలపడుతున్నారని ఆ బ్యాండ్ కు చెందిన వాహనాన్ని సామాగ్రిని సీజ్ చేసిన ఎస్సై శంకర్, ఆ వాహనాన్ని సామాగ్రిని తిరిగి ఇచ్చేందుకు 15 వేల రూపాయలు డిమాండ్ చేశాడు. ఆ మొత్తాన్ని జగద్గిరిగుట్టకు చెందిన నాగేందర్ ను మధ్యవర్తిగా పెట్టుకొని, ఆ మొత్తాన్ని తనకు ఇవ్వాలని బాధితులను కోరాడు. ఎస్సై వేధింపులు తాళలేక, బాధితుడు ఏసీబీ కి ఫిర్యాదు చేయగా, ఎస్సై డిమాండ్ మేరకు శనివారం ఉదయం బాధితుడు 15 వేల రూపాయల నగదును మధ్యవర్తి నాగేందర్ కు అందజేశారు. అతడు ఆ మొత్తాన్ని ఎస్సై కు అందజేస్తుండగా ఏసీబీ అధికారులు వలపన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. అవినీతికి పాల్పడిన ఎస్సై శంకర్, అతనికి సహకరించిన నాగేందర్ పై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# పీవీ నర్సింహ్మారావు ఎక్స్ ప్రెస్‌వే పైకి వెళ్ళిన ఓ ద్విచక్ర వాహనదారుడు డీ వైడర్ ను ఢీ కొని మృతి




రోడ్డు ప్రమాదంలో మరణించిన డాక్టర్ రాజశేఖర్

బుద్వేల్, మే 24(ప్రభాత ఉదయం) : బైక్ పై పీవీ నర్సింహ్మారావు ఎక్స్ ప్రెస్ వే పైకి ఎక్కి పిల్లర్ నెంబర్ 320 వద్ద రోడ్డు డివైడర్ ను ఢీ కొన్న సంఘటన లో గద్వాల కు చెందిన ఓ డాక్టర్ అక్కడిక్కడే మృతి చెందాడు. వెనుకాల కూర్చున్న వ్యక్తికి తీవ్ర గాయాలైనాయి. వివరాలు ఈ విదంగా ఉన్నాయి....... గద్వాల్ కు చెందిన డాక్టర్ కె. రాజశేఖర్ (27) తన మిత్రుడు షాద్ నగర్ దూసకల్ కు చెందిన శేఖర్ తో కలసి బైక్ పై నగరం వైపు వస్తున్నాడు. ఆరాంఘర్ వద్ద పీవీ నర్సింహ్మా రావు ఎక్స్ ప్రెస్ వే పైకి ద్విచక్ర వాహనాల అనుమతి లేదు. అయితే అది తెలియని డాక్టర్ రాజశేఖర్ తన బైక్ ను ఎక్స్ ప్రెస్ వే పైకి తీసుకువెళ్లాడు. వేగంగా ఉన్న ఆయన పిల్లర్ నెంబర్ 320 పైన డివైడర్ ను ఢీ కొని అక్కడిక్కడే మృతి చెందాడు. వెనుకాల కూర్చున్న శేఖర్ కు చేతికి గాయాలైనాయి. అతన్ని చికిత్స నిమిత్తం శంషాబాద్ లోని ఆసుపత్రిలో చేర్పించారు. మృ తుడు డాక్టర్ రాజశేఖర్ అన్న క్రిష్ణ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న రాజేం ద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



గద్వాల జిల్లా ప్రతినిధి, మే24(ప్రభాత ఉదయం)గ్రామ పాలన అధికారుల రాత పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు. గ్రామ పరిపాలన అధికారుల పరీక్ష ఏర్పాట్లపై శనివారం హైదరాబాద్ నుండి సీసీఎల్ఏ సెక్రటరీ నవీన్ మిట్టల్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పాల్గొని మాట్లాడుతూ, జిల్లాలో గ్రామ పాలన అధికారుల నియామకం కోసం ఈ నెల 25న (ఆదివారం) జరిగే రాత పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందని సిసిఎల్ఏ సెక్రటరీకి కలెక్టర్ వివరించారు. జిల్లాలో గ్రామ పాలన అధికారుల రాత పరీక్ష విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సిబ్బందిని కేటాయించడం జరిగిందని, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా రాత పరీక్ష జరిగేలా అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో 81 మంది అభ్యర్థులు గ్రామ పాలన అధికారుల నియామక రాత పరీక్షకు హాజరు కానున్నారని, వీరికి జోగులాంబ గద్వాల పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.30 గంట వరకు కొనసాగుతుందని తెలిపారు. గంట ముందు నుండే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతిస్తామని, కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా పర్యవేక్షణ నిర్వహించడం జరుగుతుందని, నియమ నిబంధనలు తు.చ. తప్పకుండా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పరీక్షా కేంద్రంలోని అన్ని గదులలో అభ్యర్థులకు తగిన సదుపాయాలు కల్పించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఏ ఓ నరేందర్, తహసిల్దార్ మల్లికార్జున్, పరీక్ష నిర్వాహకుడు ఇమ్మానుయేల్, ఈడియం శివ తదితరులు పాల్గొన్నారు.



# మోడీ ప్రభుత్వంలో వ్యవసాయ పరిశోధనలకు నిధుల కొరత ఉండదు

## కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్

న్యూఢిల్లీ, మే 24(ప్రభాత ఉదయం) మే 29 నుండి జూన్ 12 వరకు దేశవ్యాప్తంగా జరిగే ప్రచారం ద్వారా సుమారు 1.5 కోట్ల మంది రైతులతో ప్రత్యక్ష సంభాషణ జరుగుతుందని కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమం గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చెప్పారు. కేంద్ర వ్యవసాయం , రైతు సంక్షేమం , గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నాయకత్వంలో 'అభివృద్ధి చెందిన వ్యవసాయ తీర్మాన ప్రచారం' కోసం సన్నాహాలు ఇప్పుడు చివరి దశలో ఉన్నాయి అన్నారు.ఈ భారీ ప్రచారాన్ని మే 29న ఒడిశాలోని పూరీలోని పవిత్ర శ్రీ జగన్నాథుడి భూమి నుండి ప్రారంభించనున్నారు. భారత వ్యవసాయ పరిశోధన మండలి , వ్యవసాయ , రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ మొత్తం సిబ్బంది రాష్ట్రాల సహకారంతో దాని సన్నాహాల్లో నిమగ్నమై ఉన్నారు. శనివారం దీనికి సంబంధించి శివరాజ్ సింగ్ చౌహాన్ పూసా క్యాంపస్ లోని సుబ్రహ్మణ్యం హాల్లో దేశవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ శాస్త్రవేత్తలతో సంభాషించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్యదర్శి శ్రీ దేవేష్ చతుర్వేది, ఐసీఏఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం.ఎల్, జాట్, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్, ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ యొక్క 113 సంస్థలు, అలాగే దేశవ్యాప్తంగా ఉన్న 731 కృషి విజ్ఞాన కేంద్రాలు , కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల వ్యవసాయ విశ్వవిద్యాలయాల నుండి శాస్త్రవేత్తలు , ప్రొఫెసర్లు ఆడిటోరియంలో పెద్ద సంఖ్యలో హాజరై వర్చువల్గా ఈ సంభాషణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇక్కడ కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ... నేను అధికార సౌకర్యాల కోసం వ్యవసాయ మంత్రిని కాలేదని అన్నారు. బదులుగా, నా జీవితం రైతులకు సేవ చేయడానికి, ఉత్పత్తిని పెంచడానికి, ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడానికి, ఆహార భద్రతను నిర్ధారించడానికి, దేశ ఆహార నిల్వలను నింపడానికి, భవిష్యత్ తరం వ్యవసాయ సంబంధిత ప్రయోజనాలను కాపాడటానికి అంకితం చేయబడింది అన్నారు.ఎరువుల సమతుల్య వినియోగం, స్థానిక పరిస్థితులు, సరైన పరిశోధన సమాచారం , మంచి విత్తనాలు రైతులకు ఉత్పాదకతను పెంచడంలో ఖచ్చితంగా సహాయపడతాయని శివరాజ్ సింగ్ అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, శాఖ సిబ్బంది , రైతులను అనుసంధానించడంపై చౌహాన్ నొక్కి చెబుతూ, ఈ ప్రచారం ద్వారా రైతులతో అనుసంధానం కావడానికి పెద్ద ఎత్తున ప్రయత్నం జరుగుతుందని అన్నారు. వ్యవసాయం అనేది హృదయపూర్వక, ఆప్యాయతలకు సంబంధించిన విషయం అని శివరాజ్ సింగ్ అన్నారు. వ్యవసాయం జీవనోపాధి, నా ప్రతి శ్వాసలోనూ వ్యవసాయం ఉంది, ఉన్నారు.వ్యవసాయ పరిశోధనలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రభుత్వం తన శాయశక్తులా ప్రయత్నిస్తోందని చౌహాన్ అన్నారు. ఈ ప్రచారం ఫలితాల ఆధారిత కార్యక్రమం అని, ఈ ఖరీఫ్ సీజన్లోనే ఉత్పత్తి పెరుగుదల మరియు ఉత్పత్తి వ్యయం తగ్గింపు రూపంలో దీని ఫలితాలు త్వరలో కనిపిస్తాయని శ్రీ శివరాజ్ అన్నారు.ప్రపంచ స్థాయిలో తమ పరిశోధన సామర్థ్యాలను నిరూపించుకోవాలని చౌహాన్ దేశంలోని శాస్త్రవేత్తలకు విజ్ఞప్తి చేశారు మన వ్యవసాయ సంస్థలు ఎంత బలాన్ని కలిగి ఉన్నాయో, ప్రపంచం మొత్తం దానిని గుర్తిస్తుందని ఆయన అన్నారు.శివరాజ్ సింగ్ చౌహాన్ శాస్త్రవేత్తల కృషిని ప్రశంసించారు . ఈ ప్రచారం పూర్తయిన తర్వాత, దేశం శాస్త్రవేత్తల పట్ల కృతజ్ఞతలు తెలియజేస్తుందని అన్నారు. ఈ ప్రచారం మే 29 నుండి జూన్ 12 వరకు దేశవ్యాప్తంగా నిర్వహించబడుతోందని ఆయన అన్నారు.



# సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన పూర్తి చేయాలి

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి

కూకట్‌పల్లి,మే 24 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో రోడ్డు నంబర్ 3 సి బ్లాక్, 3 బి బ్లాక్, 4 బి బ్లాక్, 15 బి బ్లాక్ లలో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి కాంట్రాక్టర్లకు సూచించారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ, కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు బస్తి లోని సిసి రోడ్ల నిర్మాణ పనులను శ్రీధర్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ష్షాపి రెడ్డి నగర్ బస్తీలో జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను చేపడుతున్న అధికార సిబ్బంది కాలనీ వాసులకు ఇబ్బంది కలగకుండా అధికార సిబ్బంది ఒకరికి ఒకరు సహకరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పాపిరెడ్డి సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, యాదగిరి మేస్త్రి, షమీమ్ పాషా, అక్కిరెడ్డి, దామోదర్ రెడ్డి, అరుణ్ పంతులు, రఘుమా రెడ్డి, రాము గౌడ్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, నర్సింహారెడ్డి, జగదీష్ ప్రసాద్, సర్వర్, మీన, వసంత దేవి, స్థానిక నేతలు పాల్గొన్నారు.



# పహాల్గాంలో తీవ్రవాదులతో వీరోచిత పోరాటం చేసి విజయగర్వంతో స్వస్థలానికి చేరిన వీర జవాన్

## శంషాబాద్ విమానాశ్రయంలో స్వాగతం పలికిన చిన్ననాటి మిత్రులు

కూకట్‌పల్లి,మే 24 (ప్రభాత ఉదయం) పహాల్గాంలో సింధూర్ ఆపరేషన్ సైనికులతో కలిసి పనిచేసేన మన భారత దేశ సైనికుడు సిద్దిపేట జిల్లా, నంగునూరు మండలం, నర్మెట గ్రామానికి చెందిన బందారం రాజు ఇటీవల పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో అజేయుడుగా నిలిచి విజయగర్వంతో స్వస్థలానికి శనివారం శంషాబాద్ విమానాశ్రయానికి విచ్చేసిన రాజును తన చిన్ననాటి స్నేహితులు పంతం వెంకటేష్, సుద్దాల లింగారెడ్డి పూల బొకే అందించి చాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ నేపథ్యంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రదేశాలను చూడడానికి పర్యాటక సందర్శకులు వస్తుంటారు. దీనిని ఆసరాగా తీసుకుని ఉగ్రవాదులు దాడికి తెగబడి అమాయకులను పొట్టన పెట్టుకున్నారు. ఇది ఉత్తర భారతదేశం, జమ్మూ కాశ్మీర్, అనంత్‌నాగ్ జిల్లాలో ఉన్న అనంతనాగ్ నగరానికి 45 కి.మీ దూరంలో, లిడ్డర్ లోయలో, లిడ్డర్ నది ఒడ్డున, హిమాలయాలలో 7200 అడుగుల ఎత్తులో ఉంది. పహల్గామ్ ప్రసిద్ధ పర్యాటక కేంద్రం, హిల్ స్టేషన్. ఇది అమర్‌నాథ్ యాత్రకు ప్రారంభ స్థానికంగా ఉంది. ప్రతి సంవత్సరం ప్రపంచం నలుమూలల నుండి వేలాది మంది పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. 2025లో ఉగ్రదాడి పహల్గామ్ ఉగ్రదాడికి సంబంధించిన కీలక ఆధారాలను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐ సేకరిస్తోంది. బైసరన్ లోయలో పర్యాటకుల ఫోటోలు, వీడియోలు తీసే స్థానిక వీడియోగ్రాఫర్ ఉగ్రదాడి ఘటన మొత్తాన్ని వీడియోలు తీసినట్లు ఎన్ఐఏ వర్గాల సమాచారం. వాటిని విశ్లేషిస్తున్న దర్యాప్తు అధికారులు ఉగ్రవాదులను వారికి సహకరించిన స్థానికులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు.



# తెలంగాణ అంబెడ్కర్ యువజన సంఘం జిల్లా మహిళ కన్వీనర్‌గా మద్దెల భావని నియామకం

## నియామక పత్రం అందజేసిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గజ్జెల కాంతం

చెన్నూర్, మే 24. (ప్రభాత ఉదయం): శ్రీరాంపూర్ నస్పూర్ కోల్ బెల్ట్ ప్రాంతానికి చెందిన దళిత, బహుజన, మహిళ ఉద్యమ నాయకురాలు మద్దెల భవాని ని తెలంగాణ అంబెడ్కర్ యువజన సంఘం మంచిర్యాల జిల్లా మహిళ కన్వీనర్ గా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల కాంతం నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల కాంతం మాట్లాడుతూ.. కొంత కాలంగా క్రియాశీలక సభ్యులుగా పనిచేసిన మద్దెల భావాని, ఉద్యమ స్ఫూర్తిని గుర్తించి జిల్లా మహిళ కన్వీనర్ గా నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో మహిళ కమిటీల ఏర్పాటుతో పాటు దళితుల సమస్యలపై పోరాటాలు చేయాలన్నారు. అనంతరం మహిళ కన్వీనర్ మద్దెల భావాని మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో జిల్లా కన్వీనర్ గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల కాంతం కి ధన్యవాదాలు తెలిపారు. సంఘ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. దళితుల సమస్యలపై మహిళల సమస్య లపై ఉద్యమిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నా ఎన్నికకు సహకరించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కన్వీనర్ మానకొండూర్ మాజీ జెడ్ పి టి సి కొండ్రా స్వరూప కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ రావు, సుద్దాల లక్ష్మణ్, మీసాల సాయిలు, కాదసి ప్రభాకర్, అనిల్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608